## కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు దుర్మార్గం

కవాడిగూడ, మార్చి 14: దేశంలోనే అగ్రభాగంలో తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన మాజీ సీఎం కేసీఆర్‌పై ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ అన్నారు. వ్యాఖ్యలను తక్షణమే వెనక్కు తీసుకొని కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆదేశాల మేరకు ముఠా జయసింహ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం చిక్కడపల్లి సీఐ బి.రాజునాయక్‌ను కలిశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఫిర్యాదు అందజేశారు. అనంతరం జయసింహ మాట్లాడుతూ పరిపాలన చేతకాని సీఎం ఏం మాట్లాడాలో తెలియక కేసీఆర్‌ను అగౌరవ పరుస్తున్నారని మండిపడ్డారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చి, ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అని వాటిని అమలు చేయకుండా ప్రజలను వంచించిన సీఎంను రాష్ట్ర ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. 14 నెలల పాలనలో రాష్ట్రాన్ని పాతాళానికి తొక్కేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లి అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట వేసిన కేసీఆర్‌ను అవమానిస్తే రానున్న రోజుల్లో రేవంత్‌రెడ్డికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో మీడియా ఇన్‌చార్జి మచ్చకుర్తి ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, పున్న సత్యానారాయణ, ఆకుల శ్రీనివాస్, శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, ముదిగొండ మురళి, శంకర్, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి

కాచిగూడ, మార్చి 14: 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. శుక్రవారం బర్కత్పుర కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు కోరుతూ ఈనెల 19వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఢిల్లీలో అఖిలపక్ష ఎంపీల మద్దతు సమీకరించడానికి చలో పార్లమెంట్ ను ఈనెల 19వ తేదీన నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్య,ఉద్యోగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని,కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ఓబీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, నరేందర్, శ్రీకాం త్ గౌడ్, పండరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## సస్పెన్షన్ చేయడం ప్రభుత్వ నియంతృత్వానికి నిదర్శనం

సుల్తాన్ బజార్/ నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మార్చి 14 : అబద్ధపు వాగ్దానాలతో 6 గ్యారెంటీలు, వందల హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని అసెంబ్లీ వేదికగా ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిపై అనైతిక చర్యలు చేపట్టడం చట్ట వ్యతిరేకమని, ప్రతిపక్ష నాయకులపై అసెంబ్లీలో చేపడుతున్న చర్యలు ప్రభుత్వ నియంతృత్వ పోకడకు నిదర్శనమని అడ్వకేట్ జేఏసీ అధికార ప్రతినిధి ఉపేంద్ర స్పష్టం చేశారు. మాజీమంత్రి జగదీశ్వర్‌రెడ్డిని శాసనసభ సమావేశాల నుంచి సస్పెండ్ చేయడం వారి గొంతునొక్కడమే నన్నారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని బేషరతుగా వాపస్ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్పీకర్ పట్ల ఎలాంటి తప్పుడు మాటలు మాట్లాడనప్పటికీ సస్పెన్షన్ వేటు వేసి నాలుగు కోట్ల ప్రజల మనోభావాల్ని దెబ్బతీశారని అన్నారు. ప్రజల కోసం ప్రతిపక్షం తరపున సభకు తెలియజేయడం హక్కుగా పరిగణించాల్సిందిపోయి హక్కులకు భంగం కల్గించేవిధంగా శాసన సభను నడిపించడం సరికాదన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేసీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వారు గుర్తు చేసుకోవాలన్నారు. అదుపుతప్పి మాట్లాడుతన్న ముఖ్యమంత్రిపై చర్యలు తీసుకోకుండా సభా మర్యాదలు పాటించిన మాజీ మంత్రిపై వేటు వేయడం అమానుషమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానలతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. ప్రజలకు పథకాలను అమలు చేసేందుకు చేతకాకుండా కొనసాగుతున్న ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేతల గొంతునొక్కడం ప్రజావ్యతిరేకమన్నారు.

# ఆహ్లాదం కోసం వస్తే..అనారోగ్యం..!

- అసాంఘిక శక్తులకు అడ్డాగా జీహెచ్‌ఎంసీ పార్క్
- మురుగునీటి గుంటతో దుర్వాసనలు

బంజారాహిల్స్,మార్చి 14: సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచాల్సిన జీహెచ్ఎంసీ పార్కులు సరైన నిర్వహణ లేకపోవడంతో అనారోగ్యాలను కలిగిస్తున్నాయి. సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడంతో పార్కుల్లో అసాంఘిక కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. జీహెచ్ఎంసీ సర్కిల్ 18 పరిధిలోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 5లోని పార్కులో సమస్యలు రాజ్యమేలుతున్నాయి.

- ఉమన్ కో – ఆపరేటివ్ సొసైటీ, వెంకటగిరి, దుర్గాభవానీనగర్ బస్తీ, జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 1లోని నివాసితుల కోసం ఏర్పాటు చేసిన జీహెచ్ఎంసీ పార్కును ఆనుకుని ఉన్న మురుగు నీటి గుంటతో దుర్గంధం వెదజల్లుతోంది. ఎగువ భాగంనుంచి వచ్చే సీవరేజ్ మొత్తం పార్కును ఆనుకుని ఉన్న భారీ గుంటలోకి చేరింది. దీంతో పాటు ప్లాస్టిక్, ఆహార వ్యర్థాలను నిత్యం దానిలో పారవేస్తుంటారు. దీంతో విపరీతమైన దుర్వాసనతో పాటు దోమలు విజృంభిస్తున్నాయి.
- పార్కులో ఉదయం పూట వాకింగ్ కోసం వచ్చేవారు ముక్కుమూసుకుని వెళ్లాల్సి వస్తోంది. కాసేపు స్వచ్ఛమైన గాలిని పీల్చుకుందామని వచ్చి కూర్చుంటే దోమకాటు ఒక వైపు, భరించలేని దుర్గంధం మరోవైపు ఉక్కిరి బిక్కిరి చేస్తోంది.
- పార్కులో రాత్రి అయిందంటే చాలు అసాంఘిక శక్తులు తిష్టవేస్తున్నారు. తాగుబోతులతో పాటు ట్రాన్స్‌జెండర్లు చేసే అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. గతంలో పార్కు భద్రత కోసం డీఆర్ఎఫ్‌లో పనిచేస్తున్న సిబ్బందిని సెక్యూరిటీ కోసం వినియోగించే వారు. దాంతో ట్రాన్స్‌జెండర్లు పార్కులోకి వచ్చేవారు కాదు.
- ఇటీవల డీఆర్ఎఫ్ సిబ్బందిని మొత్తం హైడ్రాకు బదిలీ చేసి ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద ఫొటోలు తీసేందుకు వినియోగిస్తున్నారు. దీంతో ట్రాన్స్‌జెండర్లు రాత్రంతా పార్కును అసాంఘిక కార్యక్రమాల కోసం వినియోగిస్తున్నారు. దీంతో ఉదయాన్నే ఎక్కడ చూసినా కండోమ్ ప్యాకెట్లు , మద్యం బాటిళ్లు దర్శనమిస్తున్నాయని వాకర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
- దీనికి తోడు పార్కులో క్లినింగ్ కోసం ఇద్దరు స్వీపర్లు అవసరం కాగా, ఒక్కరు మాత్రమే పని చేస్తున్నారని, దాంతో చెత్తను తొలగించడం కష్టంగా మారిందని సిబ్బంది సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 5లోని జీహెచ్‌ఎంసీ పార్కును ఆనుకుని ఉన్న మురుగునీటి గుంట



జీహెచ్‌ఎంసీ పార్కులో వాడిపారేసిన కండోమ్ ప్యాకెట్లు


### ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కు అభినందనలు

బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికైన దాసోజు శ్రవణ్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. బీఆర్ఎస్ ఖైరతాబాద్ డివిజన్ సీనియర్ నాయకులు బొలిగద్ద అంజన్ కుమార్ నేతృత్వంలో శ్రీశైలం దేవస్థానం అర్చకులు వీరయ్యస్వామి, రఘుశర్మలు ఆయన నివాసంలో ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్, చంద్రశేఖర్, వినయ్ యాదవ్, బంటారం చంద్రశేఖర్‌రెడ్డి, శ్యామ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.– ఖైరతాబాద్, మార్చి 14

## సోషలిజంతోనే మానవాళికి ప్రయోజనం

హిమాయత్ నగర్, మార్చి 14: సోషలిజంతోనే మానవాళికి ప్రయోజనం చేకూరుతుందనే విషయాన్ని కమ్యూనిజం పితామహుడు కారల్ మార్క్స్ రుజువు చేశారని సీపీఐ రాష్ట్ర కార్య దర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కారల్ మార్క్స్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం హిమాయత్ నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో కారల్ మార్క్స్ చిత్ర పటానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రామిక వర్గ ప్రజలను ఐక్యం చేసేందుకు కారల్ మార్క్స్ రచనలు, తత్వా లు ఉపయోగ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ ఐ నేతలు కమలాకర్,మర్రి శ్రీమాన్, గోవింద్, శ్రీరాములు, అంజయ్య, నరసింహ, రాజేందర్, సురేందర్, శివ, వినోద్ పాల్గొన్నారు.


హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో కారల్ మార్క్స్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావు, పార్టీ నేతలు


ఫిలింనగర్‌లో స్థానికులతో కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ హోలీ సంబురాలు


భవానీనగర్ కాలనీలో హోలీ వేడుకల్లో పాల్గొన్న మహిళలు


హిమాయత్ నగర్‌లో రంగులు చల్లుకుంటున్న పారిశుద్ధ్య కార్మికులు

# సహజ రంగులతో..హోలీ సంబురాలు

జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్, ఖైరతాబాద్ నియోజకవర్గాల్లో హోరెత్తిన యువత

బంజారాహిల్స్,మార్చి 14: హోలీ వేడుకలు ఖైరతాబాద్ , జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో శుక్రవారం ఉత్సాహంగా జరిగాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్,వెంకటేశ్వరకాలనీ డివిజన్ల పరిధిలో బస్తీలు, కాలనీల్లో హోలీ సందర్భంగా చిన్నాపెద్దా తేడాలేకుండా రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని ఎన్‌బీటీనగర్‌లో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కామ దహనం, హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లో కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ నివాసం వద్ద పెద్ద సంఖ్యలో స్థానికులు,బీఆర్ఎస్ కార్యకర్తలు వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు.

### అంబరాన్నంటిన హోలీ సంబురాలు

మైలార్‌దేవ్‌పల్లి: అత్తాపూర్, హైదర్‌గూడ, రాంబాగ్, పాండురంగా నగర్, మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్, ఉడ్డెంగడ్డ, దుర్గానగర్, లక్ష్మీగూడ తదితర ప్రాంతాల్లో కేరింతల మధ్య సంబురాలు జరిగాయి.

### ఘనంగా హోలీ వేడుకలు

బండ్లగూడ: రాజేంద్రనగర్ బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో హోలీ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం ఉదయం నుంచి హోలీ వేడుకలు ప్రారంభమయ్యాయి. రాజేంద్రనగర్,బుద్వేల్ శివరాంపల్లి, ఉప్పర్పల్లి, ప్రేమ వాటిపెట్, కిస్మత్పూర్, బండ్లగూడ, హిమాయత్ సాగర్, పీరం చెరువు, హైదర్‌షా కోట్, గంధం గూడా, బైరాగి గూడా, దర్గా ఖాలిజ్‌ఖాన్ తదితర ప్రాంతాల్లో ప్రజలు హోలీ సంబరాలు జరుపుకున్నారు.

### శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో..

శంషాబాద్ రూరల్: శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఊటుపల్లి, తొండుపల్లి, గొల్లపల్లి, కిషన్‌గూడ, ఇందిరానగర్ దొడ్డి, రాళ్లగూడ, సాతంరాయి, కొత్వాల్‌గూడ,ఇంద్రారెడ్డినగర్, ఎయిర్‌పోర్టు కాలనీ, మధురనగర్, ఆర్బీనగర్, సిద్ధాంతిబస్తీ,కాపుగడ్డ, యాదవ్‌బస్తీ, వికారేసెక్షన్ కాలనీలలో హోలీ వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. కాపుగడ్డలో శంషాబాద్ మున్సిపల్ మాజీచైర్‌పర్సన్ కొలన్ సుష్మారెడ్డి కుటుంబ సభ్యులతో వేడుకలు జరుపుకున్నారు.


ఖానాపురం గ్రామంలో హోలీ సంబురాల్లో పాల్గొన్న నాయకులు , యువకులు

### రాజేంద్రనగర్ నియోజకవర్గంలో..

మణికొండ: రాజేంద్రనగర్ నియోజకవర్గం హోలీ పండుగ సంబరాలు హోరోత్తించాయి. మణికొండ నార్సింగి బండ్లగూడ శంషాబాద్ మున్సిపాలిటీ ఇలా పరిధిలో శుక్రవారం హోలీ పండగ సంబురాలను శాంతియుత వాతావరణంలో సహజ రంగులతో ఆహ్లాదకరంగా జరుపుకున్నారు. మణికొండ హుడా కాలనీ సర్దార్ పటేల్ పార్క్‌లో హోలీ వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి, మంచిరేవుల, ఖానాపురం, గండిపేట కోకాపేట గ్రామాల్లో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ ప్రాంతాల్లో జరిగిన హోలీ సంబరాల్లో పాల్గొన్న నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ కాలనీ సంఘాల ప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ మణికొండ అధ్యక్షుడు రామానుజం, ప్రధాన కార్యదర్శి తిప్పరాజు రమేష్‌బాబు, ఉపాధ్యక్షుడు ప్రభుజీ, కోశాధికారి సుగుణ రాజు, సభ్యులు మనోహర్, బుజ్జయ్య, రాములు, రామారావు, రమణయ్య, శంకర్ రావు, జె ఎస్ రావు, ఎంప్లాయిస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పెంటా రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత రఘు సతీష్ కుమార్, నవ సేవా సంకల్ప సభ్యులు భాస్కర్, మణి, మహేష్ కుమార్, రవి, రామకృష్ణ, విష్ణు, సుధా, రాజేంద్ర ప్రసాద్, రంగారెడ్డి జిల్లా న్యాయస్థానాల ఉద్యోగ సంఘ కార్యవర్గ సభ్యుడు కృష్ణ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### శంషాబాద్ మండలంలో..

శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి, నర్ఖూడ, కాచారం, మల్కారం, రామంజాపూర్, నానాజీపూర్, జూకల్, పెద్దషాపూర్,పాలమాకుల, మదన్‌పల్లి, పెద్దతూప్ర, ముచ్చింతల్,కేబిదొడ్డి తదితర గ్రామాల్లో హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మాజీ సర్పంచ్‌లు దండుఇస్తారి,సతీష్‌యాదవ్, మల్కారం సహకార సంఘం చైర్మన్ బుర్కుంట సతీష్ కుటుంబ సభ్యులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.

### హోలీ వేడుకల్లో పారిశుద్ధ్య సిబ్బంది

హిమాయత్ నగర్: జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు రోజు వారి పనులు ముగించుకుని హిమాయత్‌నగర్ నారాయణగూడ, హైదర్‌గూడ, లిబర్టీ తదితర ప్రాంతాల్లో హోలీ పండుగను జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య విభాగం ఎస్.ఎస్. తిరుపతి నాయక్, ఎస్ఎఫ్ఎలు సోమయ్య, కె.శ్రీనివాస్, సతీష్ చంద్ర, మధు, కామేష్, అర్జున్,ఎం.శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.


మణికొండలోని వాసవీ సంఘం ఆధ్వర్యంలో..


హైదర్‌గూడలో హోలీ ఆడుతున్న చిన్నారులు






బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని ఎన్‌బీటీనగర్‌లో కామ దహనంలో పాల్గొన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి


పారిశుద్ధ్య కార్మికులతో కలిసి హోలీ సంబరాల్లో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి


హోలీ వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ దండుఇస్తారి, గ్రామస్తులు


కామ దహనం చేస్తున్న సుల్తాన్‌పల్లి గ్రామస్తులు


జూబ్లీహిల్స్ పరిధిలో..బందోబస్తు


మైలార్‌దేవ్‌పల్లిలో..


మణికొండ మున్సిపాలిటీ సర్దార్ పటేల్ పార్క్‌లో హోలీ సంబరాల్లో పాల్గొన్న వివిధ కాలనీల ప్రతినిధులు


తొండుపల్లిలో హోలీ వేడుకల్లో పాల్గొన్న శ్రీనివాస్‌గౌడ్, తదితరులు


యూసుఫ్‌గూడ పరిధిలో..



**BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, RANGA REDDY DISTRICT : AT : L.B.NAGAR**
**C.C.No. 414 of 2024**

**Between:**
Madas Divya and Another ...Complainants
And
1. M/s. Fortune 99 Homes,
2. Maddirala Rosi Reddy, S/o. Poli Reddy,
3. Kota Vijay Babu, S/o. Alfred. ...Opposite Parties

To
1. M/s. Fortune 99 Homes, Having its Registered Office at 101 & 202, beside NTR Trust Lane, HUDA Layout, Cyber Heights, Road No. 2, Banjra Hills-500 034, Rep. by its Managing Partner: Maddirala Rosi Reddy. (OP-1).
3. Kota Vijay Babu, S/o. Alfred, Age: 45 Years, Occ: Business, R/o. H.No. 8-2-603/1/19, Flat No. 204, Salient Banjara Apts., Road No. 10, Banjara Hills, Khairtabad, Hyderabad-500 034. (OP-3).

Take notice that my clients 1. Madas Divya, W/o. M.Naveen Kumar, Aged about 37 years, Occ: House Wife, 2. Madas Naveen Kumar, S/o. M.Pentaiah, Aged about 44 years, Occ: Pvt. Employee, Both R/o. 3-4-174/22/301, KKR Golden Enclave, Kantha Reddy Nagar, Near Pillar No. 125, Hyderguda, Rajendra Nagar, Ranga Reddy District, Telangana-500 048, filed Consumer Complaint against both of you vide C.C.No. 414 of 2024 before The District Consumer Disputes Redressal Commission, Ranga Reddy District at L.B. Nagar and you are arrayed as opposite party No. 1 and 3 respectively. Further, the notices sent by the District Commission could not be served upon you in due course, as such the Hon'ble District Commission directed us to take out substitute service through paper publication and the above complaint is coming for your appearance on 07-04-2025.

Therefore, you are hereby called upon to appear in person or through an advocate before the Hon'ble District Consumer Disputes Redressal Commission, Ranga Reddy District, L.B. Nagar on **07-04-2025 at 10.30 am.,** in the above matter, otherwise the matter will be decided in accordance with law by setting you ex-parte.

**Sd/- P.LAKSHMAN GOUD, Advocate**
**Ph: 98488 44177**
By the orders of the District Consumer Disputes Redressal Commission, R.R. District.